Registered No. HSE/49. [Price : Rs.1-00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 3] AMARAVATI, THURSDAY, MARCH 16, 2017.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 16th March, 2017.

L. A. BILL No. **3** of 2017

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH VALUE ADDED TAX ACT, 2005.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-eighth year of the Republic of India as follows :

**1.** (i) This Act may be called the Andhra Pradesh Value Added Tax (Amendment) Act, 2017. Short title and Commencement.

(ii) It shall be deemed to have come into force on and from 21st November, 2016.

**2.** In the Andhra Pradesh Value Added Tax Act, 2005, In Schedule-I, after entry at Sl. No. 68, the following entry shall be added, namely ,- Amendment to Schedule-I, Act No. 5 of 2005.

"69. Electronic Point of Sale (e_POS) Machines".

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Value Added Tax (APVAT) Act, 2005 (Act 5 of 2005) was brought into force with effect from 01-04-2005 to levy and collect tax on sale of goods. Under the said act, goods which are exempt from levy of tax are listed in Schedule-I appended to the Act.

Presently, Electronic Point of Sale (e_POS) Machines are taxable @ 14.5% under Schedule-V of the Andhra Pradesh Value Added Tax Act, 2005.

Government, with a view to incentivize installation of Electronic Point of Sale (e_POS) Machines in the business premises of the dealers facilitating payments through electronic mode by the people in the light of demonetization of high value currency, have issued Notification vide G.O.Ms. No. 480, Revenue (CT-II) Department, dated 21-11-2016 exempting "Electronic Point of Sale (e_POS) Machines" from levy of tax by amending Schedule-I of the Andhra Pradesh Value Added Tax Act, 2005 by exercising the powers vested under Section 79(1) of the Andhra Pradesh Value Added Tax Act, 2005.

Sub-section (2) of Section 79 of the Andhra Pradesh Value Added Tax Act, 2005 contemplates introduction of Bill where notification is issued under sub-section (1) of Section 79 of the said Act, in the Legislature of the State to give effect to the alteration of the Schedule specified in the notification.

This Bill seeks to give statutory validity to the aforesaid notification as mandated under Section 79(2) of the Andhra Pradesh Value Added Tax Act, 2005.

**YANAMALA RAMAKRISHNUDU,**
Minister for Finance & Planning,
Commercial Taxes and Legislative Affairs.

## FINANCIAL MEMORANDUM

This Bill seeks to amend Schedule-I of the APVAT Act, 2005 exempting Electronic Point of Sale (e_POS) Machines from levy of VAT. On account of such exemption, the estimated loss of Revenue to the State will be about Rs.21.75 Cr. per annum.

**YANAMALA RAMAKRISHNUDU,**
Minister for Finance & Planning,
Commercial Taxes and Legislative Affairs.

## MEMORANDUM UNDER RULE 95 OF THE PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2017, after it is passed by the State Legislature, may be submitted to Governor for his assent under Article 200 of the Constitution of India.

**YANAMALA RAMAKRISHNUDU,**
Minister for Finance & Planning,
Commercial Taxes and Legislative Affairs.

**K. SATYANARAYANA RAO,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2017, మార్చి 16వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2017 లోని 3వ శాసనసభ బిల్లు

### ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు అరవై ఎనిమిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది :-

1. (i) ఈ చట్టమును, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) చట్టము, 2017 అని పేర్కొనవచ్చును. *సంగ్రహనామము మరియు ప్రారంభము.*

(ii) ఇది 2016 నవంబరు 21వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005లోని అనుసూచి-1లో గల నమోదులోని వరుస సంఖ్య 68 తరువాత, ఈ క్రింది నమోదును చేర్చవలెను, ఆదేదనగా,- *అనుసూచి-1కి సవరణ. 2005లోని 5వ చట్టము.*

"69. ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ (ఇ-పి.ఓ.ఎస్.) మిషన్లు".

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (ఏపివీఏటి) చట్టము, 2005 (2005లోని 5వ చట్టము)ను సరుకుల అమ్మకముపై పన్ను విధించి వసూలు చేయుటకు 1-4-2005వ తేదీ నుండి అమలులోనికి తీసుకురావడం జరిగింది. సదరు చట్టము క్రింద పన్ను విధింపు నుండి మినహాయించబడిన సరుకులను, చట్టమునకు అనుబంధించబడిన అనుసూచి-I లోని జాబితాలో చేర్చడం జరిగింది.

ప్రస్తుతం, ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ (ఇ-పీఓఎస్) మెషన్లు సదరు చట్టపు అనుసూచి-V క్రింద 14.5% రేటు చొప్పున పన్ను విధించబడుతున్నాయి.

అధిక విలువగలిగిన కరెన్సీ నోట్లు రద్దు చేయబడిన దృష్ట్యా ప్రజలు ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా చెల్లింపులు చేయడానికి వీలు కలిగిస్తూ డీలర్ల వ్యాపార ప్రాంగణములలో ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ (ఇ-పీఓఎస్) మెషిన్లను ఏర్పాటు చేయడానికి ప్రోత్సహించే దృష్ట్యా ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005 యొక్క 79(1) పరిచ్ఛేదము క్రింద నిహితపరచబడిన అధికారములను వినియోగిస్తూ, సదరు చట్టపు అనుసూచి-I ని సవరించడం ద్వారా "ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ (ఇ-పీఓఎస్) మెషిన్ల"ను అమ్మకపు పన్ను విధింపు నుండి మినహాయించడానికి 21-11-2016వ తేదీగల రెవిన్యూ (సిటీ-II) శాఖ జి.ఓ.ఎమ్.ఎస్. నెం. 480 ద్వారా అధిసూచనను జారీ చేసింది.

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005 యొక్క 79వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన జారీ చేయబడినపుడు, అందు నిర్దిష్టపరచబడిన మార్పులు, చేర్పులకు అమలు ప్రభావమును కలిగించడానికి, రాష్ట్ర శాసనమండలిలో ఒక బిల్లును ప్రవేశపెట్టేందుకు సదరు చట్టము యొక్క 79వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) వీలు కల్పిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005 యొక్క 79(2)వ పరిచ్ఛేదము క్రింద, పైన పేర్కొనబడిన అధిసూచనకు శాసనమాన్యతను కలిగించడానికి ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది.

**యనమల రామకృష్ణుడు,**
ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు
శాసన వ్యవహారముల శాఖ మంత్రి.

## ఆర్థిక వివరణ

విలువ ఆధారిత పన్ను విధింపు నుండి ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ (ఇ-పీఓఎస్) మెషిన్లను మినహాయించడానికి గాను ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005 యొక్క అనుసూచి-I ని సవరించేందుకు ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది. అట్టి మినహాయింపు వలన, రాష్ట్రానికి ఏటా సుమారు రూ. 21.75 కోట్ల రెవిన్యూలోటు ఏర్పడగలదని అంచనా వేయబడింది.

**యనమల రామకృష్ణుడు,**
ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు
శాసన వ్యవహారముల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ**

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) బిల్లు, 2017ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన మీదట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**యనమల రామకృష్ణుడు,**
ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు
శాసన వ్యవహారముల శాఖ మంత్రి.

**కె. సత్యనారాయణ రావు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

---- X ----

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.